RNI NO: APTEL/26/A5325

మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 61 ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 4 వెల రూ. 2 బుధవారం -19 - ఆగష్టు - 2026

Published From : Chittoor circulated by YSR Kadapa I Anatapuram I Kurnool I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

'సేవ్ అమెరికా' చట్టం కోసం పట్టు.. భారత్‌ను చూసి నేర్చుకోవాలన్న ట్రంప్

'సేవ్ అమెరికా' చట్టం కోసం పట్టుబడుతున్న డొనాల్డ్ ట్రంప్
అమెరికా ఎన్నికల్లోనూ ఓటర్ ఐడీ తప్పనిసరి చేయాలని డిమాండ్

2లో

నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం..

2లో

85 శాతానికే పరిమితం కానున్న వర్షపాతం!

దేశంలో 70 శాతానికి పెరిగిన కరువు ముప్పు అని స్కైమెట్ వెల్లడి

- బలపడుతున్న ఎల్ నినోనే వర్షాల లోటుకు ప్రధాన కారణం
- ఉత్తరాంధ్ర, రాయలసీమలోనూ గణనీయంగా వర్షపాతం లోటు
- సాధారణం కంటే తక్కువ వర్షాలేనన్న భారత వాతావరణ శాఖ

పాక్ సుప్రీంకోర్టు కీలక ఆదేశం.. జైలు నుంచి ఆసుపత్రికి ఇమ్రాన్

2లో

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట
ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని ఆదేశం

ఆ మున్సిపాలిటీల విలీన ప్రక్రియ...

స్థానిక ఎన్నికల తర్వాతే

సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలి

- అక్టోబర్‌లోగా స్థానిక ఎన్నికలు జరగకుంటే రూ.12150 కోట్లు అర్బన్ లోకల్ బాడీ నిధులు కోల్పోయే ప్రమాదం ఉంది
- మద్యం బ్రాండ్‌లు పిచ్చి పిచ్చి పేర్లతో రాకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలి

అమరావతి, ఆగస్టు 18: ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం అంజెడా అంశాలు ముగిశాక వివిధ పరిణామాలపై సీఎం చర్చించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని మంత్రులకు సూచించారు. అక్టోబర్‌లోగా స్థానిక ఎన్నికలు జరగకుంటే రూ.12150 కోట్లు అర్బన్ లోకల్ బాడీ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. న్యాయ పరిధిలో 23 మున్సిపాలిటీల విలీన ప్రక్రియను తర్వాత చూసుకుందామని.. ముందైతే అన్నింటిలోనూ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. మద్యం బ్రాండ్‌లు పిచ్చి పిచ్చి పేర్లతో రాకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమార్కులు కంటైనర్లలో ఇసుక తరలింపుకు యత్నిస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



2లో

ఏపీ కేబినెట్ భేటీ.. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలే ప్రధాన అజెండా

- స్థానిక సంస్థల్లో 33.50 శాతం, పంచాయతీరాజ్ సంస్థల్లో 34.50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ
- పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి
- బీసీలకు రిజర్వేషన్లపై ఏర్పాటుచేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదికపై ఎలా ముందుకు వెళ్లాలి? అన్న కోణంలో మంత్రివర్గంలో కీలక నిర్ణయం

2లో

వందేమాతరం అలా పాడటం నేరమైతే.. గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి: ఖర్గే

వందేమాతరం వివాదంపై స్పందించిన ఖర్గే
సోనియా, రాహుల్‌పై ఫిర్యాదును ప్రశ్నించిన ఖర్గే
గాంధీ, నెహ్రూ పాడిన వందేమాతరమే పాడామని వివరణ
అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్య

2లో

దేశ ప్రగతికి మీరే మార్గదర్శి.. నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్

- 'ఎక్స్' వేదికగా విషెస్ తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- దేశ ప్రగతికి మీ మార్గనిర్దేశం కొనసాగాలని ఆకాంక్ష
- సంపూర్ణ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థన

వైసీపీ హయాంలో ఫేక్ డేటా.. మేం వచ్చాక ప్రక్షాళన చేశాం

గత వైసీపీ ప్రభుత్వం ఫేక్ డేటాను చూపించిందని ఆరోపణ

- మా హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయన్న లోకేశ్
- డేటా ప్రక్షాళన తర్వాత ప్రవేశాల సంఖ్య పెరిగిందని వెల్లడి
- గత రెండేళ్లలో ఏ ప్రభుత్వ పాఠశాలను మూసివేయలేదని స్పష్టీకరణ

అమరావతి: తమ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఫేక్ డేటా కారణంగామిగతా 2 లో

మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి

ఒక ఎకరం భూమి ఇస్తాం

భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తామన్న కవిత

- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం మిగతా 2 లో

2027 చివరి నాటికి 10,000 పడకలు

ఏర్పాటు చేయడమే లక్ష్యం

ప్రతి ఆరు నెలలకు ఒక మేజర్ హాస్పిటల్: సీఎం రేవంత్ కీలక ప్రకటన

- సనత్‌నగర్‌లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం
- ప్రతి ఆరు నెలలకు ఒక ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామని సీఎం రేవంత్ ప్రకటన
- 32 నెలల్లో వైద్యంపై రూ.21,800 కోట్లు ఖర్చు చేశామన్న ప్రభుత్వం
- గత ప్రభుత్వం శంకుస్థాపనలకే పరిమితమైందని రేవంత్ విమర్శ

హైదరాబాద్: హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో అత్యాధునిక వసతులతో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆసుపత్రిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మిగతా 2 లో

2లో

మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి: హరీశ్ రావు

- రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు
- పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య
- కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు

హైదరాబాద్: సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో

2లో

న్యాయబద్ధమైన భూముల విషయంలో ఆందోళన వద్దు

- గజం ప్రైవేటు భూమికీ ఆటంకం కలిగించం
- మెమోలు, జీవోలతో హక్కులు లభించిన భూ వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాలేదు
- 22ఏలో అధికారుల పొరపాటుకు చింతిస్తున్నా
- సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనికోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నాం
- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు.. టోల్‌ఫ్రీ నంబరు: మంత్రి పొంగులేటి

వందేమాతరం అలా పాడటం నేరమైతే..
గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి: ఖర్గే

హైదరాబాద్: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వందేమాతరం వివాదంపై తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేయడాన్ని ప్రశ్నించారు. తాము పాడిన వందేమాతరం కొత్తది కాదని చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పాడినదే తాము పాడామని స్పష్టం చేశారు. అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్యానించారు. ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం ఆలాపనపై వివాదం మొదలైంది. ఖర్గే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత వందేమాతరం ఆలపించారు. అయితే పార్టీ నిర్ణయం ప్రకారం తొలి రెండు చరణాలతో ముగించాల్సిన గేయాన్ని పూర్తిగా ఆలపించారు. గాయకులు కొనసాగించడాన్ని సోనియా గాంధీ గమనించి వారిని ఆపేందుకు ప్రయత్నించినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు అందింది. వందేమాతరం ఆలాపనను అడ్డుకునేందుకు ప్రయత్నించారంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదుదారు కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. గత 18 ఏళ్లుగా కాంగ్రెస్ పాడుతున్న వందేమాతరం గీతాన్నే తాజాగా కూడా ఆలపించామని చెప్పారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో ప్రభుత్వం కూడా ఇదే గేయాన్ని ఆలపించిందని గుర్తుచేశారు. వందేమాతరం విషయంలో కాంగ్రెస్ ఎప్పుడో తీర్మానం చేసిందని ఖర్గే తెలిపారు. భవిష్యత్తులో మరో ప్రభుత్వం వస్తే, వారు ఏ నిర్ణయం తీసుకుంటారో అది అందరూ పాటించాలా? అని ప్రశ్నించారు.

మంత్రి పొంగులేటి
తక్షణమే రాజీనామా చేయాలి

హైదరాబాద్: సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి విచిత్రంగా ఉందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రి కలిసి ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు. భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమేనని, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను ఇప్పుడు 22ఏలో చేర్చి రద్దు చేశారని, మేడ్చల్ జిల్లా ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతాపలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. 22ఏ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి
ఒక ఎకరం భూమి ఇస్తాం: కవిత

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు.

దేశ ప్రగతికి మీరే మార్గదర్శి.. నిర్మలా సీతారామన్‌కు
సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్

అమరావతి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన ఓ ప్రత్యేక సందేశాన్ని పోస్ట్ చేశారు. నిర్మలా సీతారామన్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు. "గౌరవనీయ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు అచంచలమైన శక్తితో దేశ ప్రగతికి మార్గనిర్దేశం చేస్తూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ప్రార్థిస్తున్నాను" అని చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. నిర్మలా సీతారామన్ పుట్టినరోజు కావడంతో ప్రధానమంత్రితో పాటు పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

వైసీపీ హయాంలో ఫేక్ డేటా..
మేం వచ్చాక ప్రక్షాళన చేశాం: మంత్రి లోకేశ్

అమరావతి: తమ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఫేక్ డేటా కారణంగా ప్రవేశాల సంఖ్య తప్పుగా నమోదైందని, తాము అధికారంలోకి వచ్చాక దాన్ని సరిచేశామని ఆయన పేర్కొన్నారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు గణనీయంగా తగ్గాయని విమర్శించారు. 2022-23లో 7.6%, 2023-24లో 3.03%, 2024-25లో 3.24% చొప్పున ప్రవేశాలు తగ్గాయని గణాంకాలతో సహా వివరించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ డేటాను తొలగించామని, అవకతవకలను నివారించామని లోకేశ్ చెప్పారు. ఈ ప్రక్షాళన కారణంగా 2025-26లో ప్రవేశాలు 1.69% తగ్గినట్టు కనిపించినా, 2026-27 విద్యా సంవత్సరానికి వచ్చేసరికి 0.94% మేర ప్రవేశాలు పెరిగాయని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో ఒక్క ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలను కూడా మూసివేయలేదని మంత్రి సభకు తెలియజేశారు.

2027 చివరి నాటికి 10,000 పడకలు
ఏర్పాటు చేయడమే లక్ష్యం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో అత్యాధునిక వసతులతో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆసుపత్రిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి ఆరు నెలలకోసారి ఒక ప్రధాన ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా సీఎం కీలక ప్రకటన చేశారు. ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పునర్నిర్మాణంతో పాటు ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ ఆసుపత్రులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలల్లో అదనంగా 10 వేల పడకలను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టిమ్స్ ఆసుపత్రులకు కేవలం శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుందని, తమ ప్రభుత్వం వాటిని పూర్తి చేసి ఆచరణలో చూపిస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన 32 నెలల పాలనలో ప్రజారోగ్యంపై రూ. 21,800 కోట్లు ఖర్చు చేసిందని, ఇందులో ఆరోగ్యశ్రీ కింద రూ. 2,700 కోట్లు, సీఎం సహాయ నిధి నుంచి రూ. 2,500 కోట్లు వెచ్చించామని తెలిపారు. వైద్యం, విద్యపై పెట్టే ఖర్చును తాము భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడిగా భావిస్తామని ఆయన పేర్కొన్నారు. అదనపు పని గంటలు కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు, సిబ్బందికి తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, అంతర్జాతీయ స్థాయిలో వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇదే వేదికపై నుంచి 'టీజీ సేఫ్', 'ఆరోగ్య దీపిక' పాలిక్లినిక్‌లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. వెయ్యి రోబోటిక్ సర్జరీలు పూర్తి చేసిన నిమ్స్ వైద్య బృందాన్ని, ఆసుపత్రి నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు.

న్యాయబద్ధమైన భూముల విషయంలో ఆందోళన వద్దు

హైదరాబాద్: 'ఈ ప్రభుత్వం గజం ప్రైవేటు భూమికి కూడా ఆటంకం కలిగించదు. న్యాయబద్ధమైన భూముల విషయంలో ఆందోళన వద్దు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రభుత్వ జీవోలు, మెమోలతో హక్కులు లభించిన భూములకు సంబంధించిన కాపీలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాలేదు. గతేడాది హైకోర్టు ఆదేశాలతో 22ఏ జాబితాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. పాత వివరాలు కూడా వాటిలో ఉండటంతో నిషేధిత భూముల సమస్య వచ్చి పడింది' అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమస్య ప్రధానంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలతోపాటు సంగారెడ్డి జిల్లాలో కొంత భాగం ఉందన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనికోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఫిర్యాదులు, సలహాల స్వీకరణకు టోల్‌ఫ్రీ నంబరును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 22 ఏను బూచిగా చూపి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎక్కువగా మేడ్చల్ జిల్లాలో..

'22 ఏ జాబితాలో ప్రైవేటు ఆస్తులు చేరాయంటూ ఎక్కువగా మేడ్చల్ జిల్లా పరిధిలో 511 దరఖాస్తులు వచ్చాయి. రంగారెడ్డి జిల్లాలో 146, హైదరాబాద్ 49, సంగారెడ్డి జిల్లాలో 38 నిషేధిత జాబితాలో పెట్టారని దరఖాస్తులు ఇచ్చారు. ఈ సమస్యపై కలెక్టర్లు, రిజిస్ట్రేషన్ల అధికారులతో సుదీర్ఘంగా చర్చించా. గతంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్(యూఎల్‌సీ) అంటే ప్రభుత్వ భూములు.. దీనికి సంబంధించి 325 అర్థమైన కేసులు వచ్చాయి. ఒకసారి స్పష్టత వచ్చినవి కూడా నిషేధిత జాబితాలో చేరినట్లు గుర్తించాం. ఈ విషయంలో అధికారుల పొరపాటు ఉంది. దీనికి నేనేమీ బుకాయించడం లేదు. వారి చర్యల వల్ల సామాన్యులు ఇబ్బంది పడ్డందుకు చింతిస్తూ.. క్షమాపణలు చెబుతున్నా. ఈ నెలాఖరు కల్లా దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తాం. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీల నుంచి బహిరంగ వేలంపాటల ద్వారా కొనుగోలు చేసిన స్థలాలు, భూములకు సంబంధించిన జీవోలు ఆన్‌లైన్‌లో లేవు. అయినప్పటికీ పేపర్లపై రిజిస్ట్రేషన్లు జరిగాయి. సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. భూదాన్ భూముల పెండింగ్ సమస్యలు, వివాదాల పరిష్కారానికి నివేదిక రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లోని అల్విన్ కాలనీ, ఆస్‌బెస్టాస్ కాలనీల్లోని ప్రభుత్వ, ప్రైవేటు భూములను వర్గీకరించి న్యాయం చేయాలని ఆదేశించాం.

టోల్ ఫ్రీ నంబరు 1800 599 4788..

భూ సేకరణతో ప్రభుత్వం కొంత విస్తీర్ణం సేకరిస్తే మిగిలిన భూమిని కూడా 22 ఏలో చేర్చారు. ఇలాంటి సమస్యలు అనేకం ఉన్నాయి. వీటిని పరిష్కరించే బాధ్యత తీసుకుంటున్నాం. తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్, సబ్‌రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్‌లకు దరఖాస్తులు ఇవ్వొచ్చు. 1800 599 4788 టోల్ ఫ్రీ నంబరుకు కూడా ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. సలహాలు పొందొచ్చు. మూడు రోజుల్లోగా సమాధానం లభిస్తుంది. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని కేసుల్లో కారణం ఏంటనేది అధికారులు స్పష్టంగా ప్రజలకు చెప్పాలి. ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్న వారికి ప్రత్యేకంగా స్లాట్ కేటాయించి అత్యవసరంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నా. కొన్ని భూములకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి ఉంటే ప్రక్రియ పూర్తికాని పక్షంలో తిరిగి చెల్లింపులు చేయాలి' అని మంత్రి పొంగులేటి తెలిపారు.

'సేవ్ అమెరికా' చట్టం కోసం పట్టు..
భారత్‌ను చూసి నేర్చుకోవాలన్న ట్రంప్

ఢిల్లీ: దేశంలో ఎన్నికల సంస్కరణల కోసం తాను ప్రతిపాదించిన 'సేవ్ అమెరికా చట్టం' ఆమోదం పొందడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎన్నికల వ్యవస్థను ఉదాహరణగా చూపారు. అమెరికా ఫెడరల్ ఎన్నికలలో ఓటు వేయడానికి కఠినమైన ఫోటో గుర్తింపు కార్డు (ఓటర్ ఐడీ), పౌరసత్వ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "గుర్తింపు కార్డు లేకుండా అమెరికాలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఈ మధ్య నన్ను ప్రశ్నించారు" అని ట్రంప్ అందులో పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన భారత సార్వత్రిక ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ.. 64.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, వారిలో ప్రతి ఒక్కరూ ఫొటో గుర్తింపు కార్డు చూపించారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన వారు ఒక శాతం కంటే తక్కువేనని ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో "మనం తక్షణమే 'సేవ్ అమెరికా చట్టాన్ని' ఆమోదించాలి" అని ట్రంప్ పిలుపునిచ్చారు. 'సేఫ్గార్డ్ అమెరికన్ ఓటర్ ఎలిజిబిలిటీ యాక్ట్'గా పిలిచే ఈ బిల్లు ప్రకారం, ఫెడరల్ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవడానికి పౌరసత్వానికి సంబంధించిన పత్రాలను సమర్పించాలి. ఓటు వేసేటప్పుడు తప్పనిసరిగా ఫొటో ఐడీ చూపించాలి. మెయిల్-ఇన్ ఓటింగ్‌పై కూడా కఠిన నిబంధనలు ఉంటాయి. ఈ బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో ఆమోదం లభించినా, సెనెట్‌లో మాత్రం ముందుకు కదల్లేదు. ప్రస్తుతం సెనెట్ విరామంలో ఉంది. భారత్, బ్రెజిల్ వంటి దేశాలు ఓటర్ గుర్తింపును బయోమెట్రిక్ లేదా ఇతర ధ్రువీకరణ వ్యవస్థలతో అనుసంధానించాయని, కానీ అమెరికాలో మాత్రం పౌరసత్వం విషయంలో స్వీయ ధ్రువీకరణపైనే ఆధారపడుతున్నామని వైట్ హౌస్ గతంలోనే పేర్కొంది. ఎన్నికల సమగ్రతను కాపాడటానికి ఈ సంస్కరణలు అవసరమని ట్రంప్ చాలాకాలంగా వాదిస్తున్నారు.

నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం..
85 శాతానికే పరిమితం కానున్న వర్షపాతం!

ఢిల్లీ: ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్, 2026 నైరుతి రుతుపవనాలపై ఆందోళనకర అంచనాలను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 85 శాతం మాత్రమే నమోదవుతుందని, దీంతో కరువు ముప్పు 70 శాతానికి పెరిగిందని స్పష్టం చేసింది. ఏప్రిల్‌లో 94 శాతం వర్షపాతం ఉంటుందని అంచనా వేసిన సంస్థ, తాజా పరిస్థితులతో తన అంచనాను గణనీయంగా తగ్గించింది. బలపడుతున్న ఎల్ నినో పరిస్థితుల కారణంగానే ఈ సవరణ చేసినట్లు స్కైమెట్ తెలిపింది. సెప్టెంబర్ నాటికి ఇది 'సూపర్ ఎల్ నినో' స్థాయికి చేరవచ్చని స్కైమెట్ మేనేజింగ్ డైరెక్టర్ జతిన్ సింగ్ పేర్కొన్నారు. ఆగస్టులో 84 శాతం, సెప్టెంబర్‌లో 80 శాతం మాత్రమే వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐవోడీ) సానుకూలంగా మారినా, దాని ప్రభావంపై అనిశ్చితి నెలకొంది. ప్రస్తుతం జూన్ 1 నుంచి ఆగస్టు మధ్య వరకు దేశంలో వర్షపాతం ఇప్పటికే 13 శాతం లోటుతో ఉంది. ముఖ్యంగా దక్షిణ ద్వీపకల్పంలో 21 శాతం లోటు నమోదవగా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ వర్షపాతం తక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో ఈ లోటు ఏకంగా 27 శాతంగా ఉంది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కూడా రుతుపవనాల రెండో అర్ధభాగంలో వర్షాలు సాధారణం కంటే తక్కువగానే ఉంటాయని అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో 90 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ గతంలో వెల్లడించింది. తాజా పరిణామాలతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆ మున్సిపాలిటీల విలీన ప్రక్రియ...
స్థానిక ఎన్నికల తర్వాతే: సీఎం చంద్రబాబు

అమరావతి, ఆగస్టు 18: ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం అంజెడా అంశాలు ముగిశాక వివిధ పరిణామాలపై సీఎం చర్చించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని మంత్రులకు సూచించారు. అక్టోబర్‌లోగా స్థానిక ఎన్నికలు జరగకుంటే రూ.12150 కోట్లు అర్బన్ లోకల్ బాడీ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. న్యాయ పరిధిలో 23 మున్సిపాలిటీల విలీన ప్రక్రియను తర్వాత చూసుకుందామని.. ముందైతే అన్నింటిలోనూ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. మద్యం బ్రాండ్‌లు పిచ్చి పిచ్చి పేర్లతో రాకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమార్కులు కంటైనర్లలో ఇసుక తరలింపుకు యత్నిస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఏపీ కేబినెట్ భేటీ.. బీసీలకు
34 శాతం రిజర్వేషన్ల అమలే ప్రధాన అజెండా

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలే ప్రధాన అజెండాగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. సచివాలయం మొదటి బ్లాక్‌లో జరుగుతున్న ఈ భేటీలో దాదాపు 55కు పైగా అజెండా అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై మంత్రివర్గం కీలకంగా చర్చించనుంది. కేబినెట్ భేటీ అనంతరం బీసీలకు స్థానిక సంస్థల్లో 33.50 శాతం, పంచాయతీరాజ్ సంస్థల్లో 34.50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయనుంది. బీసీలకు రిజర్వేషన్లపై ఏర్పాటుచేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదికపై ఎలా ముందుకు వెళ్లాలి? అన్న కోణంలో మంత్రివర్గంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. కమిషన్ నివేదికను అమలుచేస్తే బీసీలకు 34 శాతం రిజర్వేషన్ వీలు పడదు కాబట్టి, ప్రత్యామ్నాయాలేంటి? అన్న విషయంలో లోతుగా చర్చించనున్నట్టు సమాచారం. పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆ తీర్మానానికి నేడు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపనుంది.

బీసీ రిజర్వేషన్లు, ప్రత్యక్ష ఎన్నికలకు ఆమోదం!

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సుదీర్ఘ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రధానంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలన్న నిర్ణయానికి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల్లో 34.50 శాతం, ఇతర స్థానిక సంస్థల్లో 33.50 శాతం రిజర్వేషన్లు బీసీలకు వర్తింపజేయాలని కేబినెట్ తీర్మానించింది. అయితే, బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదికపై సమావేశంలో లోతుగా చర్చ జరిగింది. కమిషన్ సిఫార్సులతో 34 శాతం రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరడం కష్టమని భావించిన మంత్రివర్గం, ప్రత్యామ్నాయ మార్గాలపై సమీక్షించి తుది నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు త్వరలో జారీ కానున్నాయి. మరో కీలక నిర్ణయంగా, పట్టణ స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అధిపతులను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానానికి కేబినెట్ అధికారికంగా ఆమోదం తెలిపింది. ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా తీసుకున్న ఈ నిర్ణయానికి తాజా సమావేశంతో చట్టబద్ధత కల్పించారు. ఈ రెండు ప్రధాన అంశాలతో పాటు, దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పలు పాలనాపరమైన, అభివృద్ధి సంబంధిత నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

చెన్నై వెళుతున్న చంద్రబాబు.. షెడ్యూల్ ఖరారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల చెన్నై పర్యటన షెడ్యూల్ ఖరారైంది.నేడు, రేపు, ఆయన తమిళనాడు రాజధాని చెన్నైలో పర్యటించనున్నారు. రేపు (ఆగస్టు 19) సాయంత్రం 5.30 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో చెన్నై బయలుదేరి వెళ్లనున్న సీఎం, రాత్రి చెన్నైలోని తాజ్ ఫిషర్‌మ్యాన్స్ కోవ్ రిసార్ట్‌లో బస చేయనున్నారు. పర్యటనలో భాగంగా ఎల్లుండి (ఆగస్టు 20) ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్న 31వ 'సదరన్ జోనల్ కౌన్సిల్' సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారు. దక్షిణ భారత రాష్ట్రాల మధ్య ఉన్న పలు కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. సమావేశం ముగిసిన అనంతరం అదే రోజు సాయంత్రం 5.15 గంటలకు చంద్రబాబు అమరావతిలోని తన ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

పాక్ సుప్రీంకోర్టు కీలక ఆదేశం..
జైలు నుంచి ఆసుపత్రికి ఇమ్రాన్

ఢిల్లీ: పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్‌కు దేశ అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. జైలులో ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందన్న ఆందోళనల నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం ఇమ్రాన్‌ను తక్షణమే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత కొంతకాలంగా ఆయన కుటుంబ సభ్యులు, పీటీఐ పార్టీ నాయకులు చేస్తున్న డిమాండ్‌కు ఈ ఆదేశాలతో ముగింపు పలికింది. పీటీఐ అధికార ప్రతినిధి నయీమ్ హైదర్ పంజుతా వెల్లడించిన వివరాల ప్రకారం.. 48 గంటల్లోగా ఇమ్రాన్ ఖాన్‌ను ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి తరలించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెప్టెంబర్ 16 వరకు ఆయన అక్కడే చికిత్స పొందుతారని కోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పును పీటీఐ స్వాగతించింది. "ఈ తీర్పు చాలా సంతోషకరం. ఇది ముందే జరిగి ఉంటే, ఆయన కంటి చూపు, సాధారణ ఆరోగ్యం ఇంతగా క్షీణించేవి కావు" అని పీటీఐ మరో అధికార ప్రతినిధి జుల్ఫికర్ బుఖారీ వ్యాఖ్యానించారు. వైద్యులందరూ సంతృప్తి చెందే వరకు ఆయన ఆసుపత్రిలోనే ఉండాలని ఆకాంక్షించారు. 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్, 2022లో అవిశ్వాస తీర్మానంలో అధికారం కోల్పోయిన తర్వాత పలు కేసుల్లో చిక్కుకున్నారు. 2023 ఆగస్టు నుంచి ఆయన జైలు జీవితం గడుపుతున్నారు. తనపై నమోదైన కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. జైలులో ఉన్నప్పటి నుంచి ఇమ్రాన్ ఆరోగ్యంపై ఆయన కుమారులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. జైలులో ఉండగా ఆయన కుడి కంటి చూపు చాలా తగ్గిపోయిందని లాయర్లు కూడా తెలిపారు. 'తోషాఖానా' (ప్రభుత్వ బహుమతులు), చట్టవిరుద్ధ వివాహం వంటి పలు కేసులను ఇమ్రాన్ ఎదుర్కొంటున్నారు. కొన్ని కేసుల్లో ఆయనకు విధించిన శిక్షలపై స్టే లభించగా, మరికొన్నింటిపై అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలువురు క్రికెట్ దిగ్గజాలు ఇమ్రాన్ జైలు పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయనకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికలకు ముందు పీటీఐ పార్టీ ఎన్నికల గుర్తును రద్దు చేయడంతో ఆ పార్టీ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేయాల్సి వచ్చిన విషయం తెలిసిందే.

బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించాం

హైదరాబాద్: రాష్ట్రంలో అప్పుల భారం మోస్తూనే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించామని, ఇక పరుగెత్తించడమే మిగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువకులను కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవు పలికారు. ప్రజా ప్రభుత్వం రైతు, మహిళ, యువతకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఒక్కటొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతోందని చెప్పారు. విడతల వారిగా ప్రభుత్వంలోని ఖాళీలన్నీ భర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు. నిరుద్యోగ యువకుల కలలను సాకారం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నిస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా పాలన -- ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు రూ.424 కోట్ల మేరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి ఏడాదిలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

నిరుద్యోగ యువతకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తోందని, ఇటీవలి కాలంలో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేయడమే కాకుండా వయో పరిమితిని కూడా సడలించామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. విడతల వారిగా నియామకాలు చేపడుతామని, రాబోయే కాలంలో ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తామని సీఎం స్పష్టం చేశారు. రైతులు, ఆడబిడ్డలు, నిరుద్యోగ యువకుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని, ఇలాంటి సమయంలో యువకులు సమయం వృథా చేసుకోవద్దని సూచించారు. వరంగల్ జిల్లాకు చైతన్యం, ఉద్యమ చరిత్ర, పోరాట స్ఫూర్తి ఉందని, స్వాతంత్ర్యానంతరం కూడా ఈ జిల్లా నుంచి ప్రజా జీవితంలో సర్వం ఒడ్డిన మహనీయులు ఉన్నాయని గుర్తుచేశారు.సెప్టెంబర్ నెలలో శాసనసభ సమావేశాలను నిర్వహిస్తామని, అనుభవజ్ఞులైన ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు గారు సభకు హాజరై అభివృద్ధి, సంక్షేమంపై చర్చించి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

ఢిల్లీ ఎయిమ్స్‌లో జేపీ నడ్డాకు గుండె చికిత్స..
నిలకడగా ఆరోగ్యం



ఢిల్లీ: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో చేరిన ఆయనకు వైద్యులు యాంజియోప్లాస్టీ నిర్వహించారు. నిన్న ఈ చికిత్స జరగ్గా, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఎయిమ్స్ వర్గాలు నేడు ఒక అధికారిక ప్రకటనలో తెలిపాయి. ఆయనను కార్డియాలజీ విభాగంలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొన్నాయి. వివరాల్లోకి వెళితే.. ఆగస్టు 13వ తేదీ సాయంత్రం జేపీ నడ్డాకు కాస్త నలతగా అనిపించడంతో కుటుంబ సభ్యులు ఆయనను ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి, అవసరమైన వైద్య పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా ఆగస్టు 14న ఆయనకు కరోనరీ యాంజియోగ్రఫీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ఫలితాల ఆధారంగా వైద్యుల బృందం యాంజియోప్లాస్టీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు నిన్న ఆయనకు విజయవంతంగా యాంజియోప్లాస్టీ చికిత్స పూర్తిచేశారు. "గౌరవనీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాకు ఆగస్టు 17న యాంజియోప్లాస్టీ జరిగింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఢిల్లీ ఎయిమ్స్‌లోని కార్డియాలజీ విభాగంలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు" అని ఎయిమ్స్ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

ఏమిటీ యాంజియోప్లాస్టీ, యాంజియోగ్రఫీ?

సాధారణంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో పూడికలు లేదా అడ్డంకులు ఏర్పడినప్పుడు వాటిని తొలగించడానికి యాంజియోప్లాస్టీ చికిత్స చేస్తారు. దీనిని పెర్క్యుటేనియస్ కరోనరీ ఇంటర్వెన్షన్ (పీసీఐ) అని కూడా అంటారు. ఇది అతితక్కువ కోతతో చేసే సురక్షితమైన ప్రక్రియ. ఒక సన్నని ట్యూబ్ (కాథెటర్) ద్వారా చిన్న బెలూన్‌ను రక్తనాళంలోకి పంపించి, అడ్డంకి ఉన్నచోట ఉబ్బించడం ద్వారా రక్త ప్రసరణను పునరుద్ధరిస్తారు. దీనికి ముందు చేసే కరోనరీ యాంజియోగ్రఫీ అనేది ఒక నిర్ధారణ పరీక్ష. దీని ద్వారా రక్తనాళాల్లోని అడ్డంకులను గుర్తిస్తారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వంలో జేపీ నడ్డా ఆరోగ్య శాఖతో పాటు రసాయనాలు, ఎరువుల శాఖల మంత్రిగా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ పనిచేశారు. ఇటీవలి వారాల్లో ఆయన చాలా చురుగ్గా ఉంటూ దేశవ్యాప్తంగా పలు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలపై సమీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ, యాంజియోగ్రఫీలో గుర్తించిన వివరాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యల గురించి ఆసుపత్రి వర్గాలు పూర్తి సమాచారం వెల్లడించలేదు.

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
వై ఎస్ ఆర్ కడప జిల్లా
బుధవారం - 19 - ఆగష్టు - 2026

ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు పారదర్శకంగా చేపట్టాలి..!

డీఆర్వో కె. మల్లికార్జునుడు

కడప, మహి న్యూస్ ఆగస్టు 18: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామపంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. మల్లికార్జునుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని డీఆర్వో ఛాంబర్‌లో జిల్లా.కలెక్టర్ ఆదేశాల మేరకు.. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, డీపీవో రామచంద్ర, మున్సిపల్ కమీషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో డిఆర్వో మల్లికార్జునుడు సమావేశం నిర్వహించారు. జిల్లాలో గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలను చక్కటి ప్రణాళికతో నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల సిబ్బంది నియామకం, ఎన్నికలకు సంబంధించిన సామగ్రి, ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ తదితర ప్రక్రియలను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు ఇంటింటి సర్వే ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను గుర్తించి, 21, 22 తేదీల్లో ఓటర్ల జాబితాల్లో గుర్తించనున్నారు. 23న ముసాయిదా జాబితా ప్రచురించి, 24 నుంచి 26 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. 27 నుంచి 31 వరకు

అభ్యంతరాలపై విచారణ నిర్వహించి, సెప్టెంబరు 1 నుంచి 4 వరకు గ్రామసభల్లో జాబితాలను ధ్రువీకరిస్తారని, అలాగే.. సెప్టెంబరు 5న తుది జాబితాను ప్రచురిస్తారన్నారు. ప్రతి పంచాయతీకి ప్రత్యేక గుర్తింపు అధికారిని నియమించి, ఇతర శాఖల జాబితాలతో వివరాలను సరిపోల్చి పరిశీలించాలని డీఆర్వో సూచించారు. ఓటర్ల జాబితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను ఎరుపు బాల్‌పాయింట్ పెన్‌తో స్పష్టంగా గుర్తించాలని తెలిపారు. పేరు చేర్పు కోసం ఫారం-2, అభ్యంతరాలకు ఫారం-3, స్వయంగా తన పేరుపై అభ్యంతరం తెలిపేందుకు ఫారం-4 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసి, నిర్ణీత గడువులో తుది జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.

దేశంలోనే ప్రతిష్టాత్మకంగా "స్టార్టప్ కడప"..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మహి న్యూస్ ఆగస్టు 18: యువతలోని సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందించి, ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో భారతదేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్మించిన "స్టార్టప్ కడప" ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ దేశానికే ఆదర్శంగా నిలవనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మంగళవారం సాయంత్రం సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనతో కలిసి నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "స్టార్టప్ కడప" నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. "ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్టప్" అనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఈ కేంద్రాన్ని రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. యువతలో కొత్త ఆలోచనలను ప్రోత్సహించడం, వాటిని వ్యాపార అవకాశాలుగా మలచేందుకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సహకారం అందించడం కేంద్రం ప్రధాన ఉద్దేశమన్నారు. అత్యాధునిక సాంకేతిక సదుపాయాలు, పనిచేసుకునే ప్రదేశాలు, శిక్షణా కేంద్రాలు, సమావేశ మందిరాలు, వ్యాపార సలహా సేవలు తదితర వసతులతో ఈ కేంద్రం అందుబాటులోకి రానుందని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధి పొందేవారు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఇది ఒకే వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది... 100 వరకు వివిధ రంగాలకు చెందిన కొత్త స్టార్ట్ అప్ సంస్థలను ఏర్పాటు చేసే దిశగా ఈ సెంటర్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సహకారాన్ని అందిస్తుందన్నారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది మెరుగులు, ఉద్యానవన, సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఆఫీస్ ఇంటీరియర్ సెటప్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. సమీక్షలో కడప నగర పాలక సంస్థ కమిషనర్ భవానీ ప్రసాద్, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, హౌసింగ్ పీడీ రాజారత్నం, కాంట్రాక్టర్లు, ప్రాజెక్టు రూపకర్తలు, ఏడిపీ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఏ ల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా జి. భోగేశ్వరయ్య

గాలివీడు:ఆగష్టు18(మహి న్యూస్): ఉమ్మడి కడప జిల్లా సీనియర్ నాయకుడిగా, వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించిన అన్నమయ్య జిల్లాకు చెందిన జి. భోగేశ్వరయ్య విఆర్ఏ ల వెల్ఫేర్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం ఆయన అనేక ఉద్యమాలు చేపట్టి, ఆమరణ నిరాహార దీక్షలు సైతం నిర్వహించి, సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేశారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలను గుర్తించిన సంఘం నాయకత్వం రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లిపోగు నాగేశం సంయుక్త ప్రకటనలో భోగేశ్వరయ్య ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి సంఘం మరింత బలోపేతంగా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా భోగేశ్వరయ్య ఎన్నిక కావడం పట్ల వీఆర్ఏలు, సహచర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

తోటపేటలో ఈగల్ పల్లెబాట – రచ్చబండ కార్యక్రమం.

తాళ్ళరేవు, మహి న్యూస్, ఆగస్టు 18: తాళ్లరేవు మండల పరిధిలోని తోటపేట గ్రామంలో "ఈగల్ పల్లెబాట -- రచ్చబండ" కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులతో ఈగల్ సిబ్బంది ముఖాముఖిగా మాట్లాడి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈగల్ సిబ్బంది మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల ప్రజల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు, కుటుంబాలు, సమాజంపై తీవ్ర దుష్పరిణామాలు ఏర్పడతాయని వివరించారు. యువత చెడు స్నేహాలకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలు, యువత, విద్యార్థులకు సూచించారు. సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరంగి పోలీస్ సిబ్బంది, ఈగల్ సిబ్బంది, గ్రామ పెద్దలు, పి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

రెవెన్యూ సేవల పురోగతిపై సమీక్ష

కడప, మహి న్యూస్ ఆగస్టు 18: ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించడంతో పాటు పెండింగ్ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని మండలాల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో రెవెన్యూ, ప్రజా సేవలకు సంబంధించి 12 ప్రధాన ప్రమాణికాల్లో పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు.. జేసీ డా. నిధీమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లా రిజిస్ట్రార్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, భూసర్వే పునఃపరిశీలన, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూముల బదలాయింపులు, 22-ఏ కేసులు, చుక్కల భూములు, భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపు, ఐవీఆర్ఎస్, ఇతర సామూహిక సమస్యలు, జెడ్హెచ్‌డీసీ భూములు, ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డులు, భూముల డిజిటలీకరణ తదితర అంశాలపై మండలాల వారీగా పురోగతిని సమీక్షించారు. సమావేశంలో చర్చించిన అంశాల జాబితాలో ప్రజా ఫిర్యాదులు, పునఃసర్వే, 22-ఏ కేసులు, భూసేకరణ, భూముల కేటాయింపు, ఐవీఆర్ఎస్, జెడ్హెచ్‌డీసీ, డిజిటలీకరణ తదితర అంశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సేవలకు సంబంధించిన 12 ప్రధాన అంశాలపై ప్రతి నెలా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి, పురోగతిని పరిశీలిస్తామన్నారు. జిల్లాలో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న దశలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పునఃసర్వేకు అనుకూలమైన 710 గ్రామాలు ఉండగా, వివిధ దశల్లో పనులు కొనసాగుతున్నట్లు సమావేశ నివేదికలో పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కేవలం పరిష్కరించినట్లు చూపకుండా ఫిర్యాదుదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంపై సమావేశ నివేదికలో ముందస్తు, అనంతర పరిశీలనల వివరాలను కూడా నమోదు చేశారు. 22-ఏ జాబితాలో తప్పుగా నమోదైన భూములను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిదిద్దాలని, అర్హులైన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని తప్పు నమోదులను తొలగించడం ద్వారా 432 మందికి సంబంధించిన 674.79 ఎకరాల భూములకు పరిష్కారం లభించినట్లు తెలిపారు. జెడ్ హెచ్డీసీ భూములకు సంబంధించిన ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన లోపాలను వెంటనే సరిచేసి పంపాలని సూచించారు. సంబంధిత ప్రతిపాదనల్లో కుల ధ్రువపత్రాలు, కుటుంబ సభ్యుల సమ్మతి, ఇతర పత్రాల లోపాలను గుర్తించి త్వరగా సరిచేయాలని ఇప్పటికే సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపు అంశాల్లో పెండింగ్ ప్రతిపాదనలను వేగంగా పరిష్కరించి, అవసరమైన నివేదికలను ఉన్నతాధికారులకు సకాలంలో పంపాలని కలెక్టర్ ఆదేశించారు. రాజోలి జలాశయ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణలో పరిహారం చెల్లింపుల కోసం నిధుల అవసరంపై ప్రతిపాదన ప్రభుత్వానికి పంపిన వివరాలను కూడా సమావేశంలో పరిశీలించారు. పట్టాదారు పాస్‌పుస్తకాల ప్రక్రియలో అర్హులైన వారికి త్వరితగతిన పాస్‌పుస్తకాలు అందేలా, అవసరమైన మార్పులు, సవరణలు, వారసత్వ మార్పులు, ఉపవిభజనలు, డిజిటల్ సంతకాల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పాస్‌పుస్తకాల ప్రక్రియకు సంబంధించి మండలాల వారీగా పురోగతి, పెండింగ్ వివరాలను పరిశీలించారు. పీజీఆర్ఎస్‌పై సమీక్షిస్తూ, ప్రజల నుంచి అందుతున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ సూచించారు. పరిష్కరించిన అర్జీలను ముందస్తు, అనంతర పరిశీలనలకు లోబరచి, ఫిర్యాదుదారుల సంతృప్తికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఐవీఆర్ఎస్‌పై సమీక్షిస్తూ, రెవెన్యూ సేవలు, పునఃసర్వే తదితర అంశాలపై ప్రజల నుంచి అందుతున్న అభిప్రాయాలను నిరంతరం పరిశీలించాలని, ఐవీఆర్ఎస్ ద్వారా వస్తున్న ప్రతికూల స్పందనలకు కారణాలను గుర్తించి సరిదిద్దాలని కలెక్టర్ సూచించారు. అన్ని రెవెన్యూ సేవల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు అవసరమైన సేవలు నిర్ణీత సమయంలో అందేలా సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, తదుపరి నెలవారీ సమీక్ష నాటికి స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు హాజరై తమ పరిధిలోని ప్రజా సేవల పురోగతి, పెండింగ్ అంశాల వివరాలను సమర్పించారు.

కరువు పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

మదనపల్లె, మహి న్యూస్, ఆగస్టు 18: జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయం, ఉద్యాన పంటలు, సూక్ష్మ నీటిపారుదల, పట్టు పరిశ్రమ, మత్స్యశాఖ, సహకార శాఖ, గ్రామీణ నీటి సరఫరా తదితర ప్రాథమిక రంగాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళవారం కలెక్టరేట్లోని కోర్టు హాలులో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుత వర్షపాతం పరిస్థితులు, పంటల సాగు విస్తీర్ణం, లోటు వర్షపాతం ప్రభావం, ఈ-క్రాప్ నమోదు, పంటల బీమా, ఉద్యాన పంటల సాగు తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

వ్యవసాయ రంగంపై సమీక్ష

జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 4,60,455 హెక్టార్లు కాగా, ఇప్పటివరకు సుమారు 50,597 హెక్టార్లలో మాత్రమే విత్తనాలు వేశారని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. గత పది రోజులుగా వర్షపాతం లేకపోవడంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇప్పటికే కంటింజెన్సీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. అవసరమైన విత్తనాలు, ఇతర వ్యవసాయ ఇన్‌పుట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు పంటల పరిస్థితిపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. పంటల బీమాకు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద 1,781 మంది రైతులు, ఇతర బీమా పథకాల కింద 19,021 మంది రైతులు నమోదు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. బీమా నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఉద్యాన పంటలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో ఉద్యాన పంటల సాధారణ సాగు విస్తీర్ణం సుమారు 1.35 లక్షల ఎకరాలు కాగా, ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు 1.30 లక్షల ఎకరాల్లో సాగు నమోదైనట్లు అధికారులు తెలిపారు. సుమారు 33 వేల ఎకరాల మేర లోటు ఉన్నట్లు వివరించారు. ముఖ్యంగా టమాటా, ఇతర కూరగాయలు, పూల పంటల సాగు విస్తీర్ణంలో తగ్గుదల ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటల సాగుపై ప్రభావాన్ని నిరంతరం అంచనా వేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ-క్రాప్ నమోదు త్వరగా పూర్తి చేయాలి

రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంలో ఈ-క్రాప్ నమోదు కీలకమని పేర్కొన్న కలెక్టర్, జిల్లాలో ఈ-క్రాప్ నమోదును వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. పంటల వాస్తవ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా డేటాను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

కరువు పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్న ప్రాంతాలు, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న గ్రామాలు, బోర్ల పరిస్థితి, బోర్ల లోతు పెంచడం, మోటార్లను లోతుకు దించడం, నీటి వనరుల రీఛార్జ్ వంటి అంశాలపై సమీక్షించారు. ఎక్కడైనా బోరు లేదా పంప్‌సెట్‌లు మరమ్మతులకు గురైతే వాటిని తక్షణమే మరమ్మతు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో నీటి రవాణా, ప్రత్యామ్నాయ నీటి వనరుల వినియోగం వంటి చర్యలను ముందుగానే చేపట్టి నీటి సంక్షోభం ఏర్పడకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన శాఖలను కూడా సమీక్షించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అధికారులు శాఖల వారీగా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆకుల వెంకటేశ్వర్లును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పొన్నాడ

తాళ్లరేవు (మహీ న్యూస్), ఆగస్టు 18: ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, పార్టీ తాళ్లరేవు మాజీ గ్రామ కమిటీ కన్వీనర్ ఆకుల వెంకటేశ్వర్లును మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తదితరులు పరామర్శించారు. తాళ్లరేవు శివారు శ్రీ రంగ నాయకపురం గ్రామంలో వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, పార్టీ రాష్ట్ర నాయకులు వల్లభుని దొరబాబు, కాటం శెట్టి రామ్మూర్తి, పోలేకురు మాజీ సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, నాయకులు పొన్నాడ చంటి, బొంతు మోహన్, అద్దంకి లక్ష్మీనారాయణ, పోతాబత్తుల నూకరాజు, కొల్లు శ్రీను, నేల శ్రీను, వినకోటి రామకృష్ణ, మోకా మధు తదితరులు ఉన్నారు.

యానంలో గంజాయి సేవిస్తే జైలుకే

యానాం, మహి న్యూస్, ఆగస్టు 18: కేంద్ర పాలిత ప్రాంతమైన యానంలో యువత గంజాయి సేవిస్తున్నారంటూ వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ మేరకు యానంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీఐ సురేష్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో యానంలో యువత గంజాయి సేవిస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంతో రెక్కీ నిర్వహించామని సీఐ తెలిపారు. ఈ క్రమంలో గంజాయి సేవిస్తున్న కొంతమందిని అదుపులోకి తీసుకుని విచారణ చేసి, వారికి హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించారు. గంజాయి సేవించడం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, మత్తులో గొడవలకు పాల్పడే అవకాశం ఉండటంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడతాయని సీఐ సురేష్ బాబు తెలిపారు. దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇకపై ఎవరైనా గంజాయి సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుని పుదుచ్చేరి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. యువత గంజాయికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సై కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ర్యాంపు ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన చిత్తూరు జిల్లా వికలాంగుల అధ్యక్షుడు వాసాల శివకుమార్ మరియు జేపీసీ నేతలు..

చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం ఆగస్టు 18.: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సౌకర్యార్థం ర్యాంపు ఏర్పాటు చేయడం పట్ల మంగళవారం చిత్తూరు జిల్లా వికలాంగుల అధ్యక్షుడు వాసాల శివకుమార్ మరియు ఏపీ దివ్యాంగ సంఘాల జేపీసీ నేతలు కొంతం చంద్రశేఖర్, సుమతి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. బంగారుపాళెం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ర్యాంపును సందర్శించిన వారు మాట్లాడుతూ కార్యాలయంలోనికి వెళ్లడానికి మెట్లు ఎక్కలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వీడియో రూపంలో ర్యాంపు ఏర్పాటు చేయాలని కోరుతూ వివిధ సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని గౌరవ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఐఏఎస్ స్పందించి, జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ర్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించిన మేరకు తహశీల్దార్ షబ్బీర్ నాణ్యతతో రాజీ పడకుండా సుమారు 35,000/- రూపాయలు ఖర్చుతో అవరోధరహిత ర్యాంపు నిర్మాణాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం తాసిల్దార్ షబ్బీర్ ని శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీ రీ-సర్వే ప్రాజెక్ట్‌ను వేగవంతం చేయాలి

తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 18: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీ--సర్వే ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లాలో రీ--సర్వే పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు రీ--సర్వే పనుల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రాంప్రసాద్‌తో కలిసి జిల్లాలోని మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 36 మండలాలకు సుమారుగా 35 లక్షల విలువ గల 36 ల్యాప్‌టాప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో రీ--సర్వే ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఈ ల్యాప్‌టాప్‌లు ఉపయోగపడనున్నాయని తెలిపారు. రీ--సర్వే పనుల్లో భాగంగా మిగిలి ఉన్న గ్రామాల్లో సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, డిసెంబర్ 2026 నాటికి లేదా అంతకంటే ముందుగానే అన్ని పనులను పూర్తి చేసేలా మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి గ్రామంలో రీ--సర్వేకు సంబంధించిన పనులు నాణ్యతతో, పారదర్శకంగా చేపట్టాలని, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లాలో రీ--సర్వే లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించేందుకు అన్ని స్థాయిల అధికారులు, సర్వే సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సర్వే శాఖ అధికారులు, మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ విద్యా విధానం వైపు తీసుకెళ్లడంలో ఓడిఐఎస్ఐ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుంది

చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 18: ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ విద్యా విధానం వైపు తీసుకెళ్లడంలో ఒడిసి కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుంది అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, మంగళవారం చిత్తూరు జిల్లాలోని జిల్లా పరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన జిల్లాలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు అత్యాధునిక విద్యా విధానాలతో బోధించే పద్ధతులపై సమీక్ష సమావేశంలో కేదార్ రిటైర్డ్ ఐఏఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకొని, దానిని తన రోజువారీ తరగతి గది బోధనలో భాగం చేసుకోవాలని ఆయన సూచించారు. సాంకేతికతను వినియోగించడం ద్వారా పాఠ్యాంశాలను మరింత సులభంగా, సృజనాత్మకంగా మరియు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించవచ్చని తెలిపారు. ఒడిసి కార్యక్రమం ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా మరియు నిరంతరంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సాంకేతికతపై మంచి పట్టు సాధించి, దానిని తమ రోజువారీ తరగతి గది బోధనలో భాగం చేసుకోవాలని సూచించారు. తద్వారా విద్యార్థులను భవిష్యత్తులో ఎదురయ్యే పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలతో సిద్ధం చేయవచ్చని పేర్కొన్నారు. అలాగే ఒడిసి కార్యక్రమం ద్వారా గూగుల్ క్లాస్‌రూమ్ వంటి డిజిటల్ వేదికలను ఉపయోగించి పాఠం బోధించిన వెంటనే ఆ పాఠంలోని ముఖ్యమైన అంశాలపై బహుళైచ్ఛిక ప్రశ్నల ద్వారా విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించవచ్చని తెలిపారు. దీని ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని తక్షణమే అంచనా వేయడంతో పాటు, వారు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా పునఃబోధన చేపట్టే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మరియు ఒసాట్ సంస్థ సలహాదారు కేదార్‌నాథ్, ఒసాట్ సంస్థ ప్రతినిధులు, రాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, సమగ్ర శిక్ష చిత్తూరు ఏఎంవో సుభాషిణి, 22 ఒడిసి పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, రాస్ మరియు ఒసాట్ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సుగాలి ప్రీతి భాయ్ కేసులో వీల్‌చైర్ యాత్రకు అనుమతి లేదు

కర్నూలు నుంచి అమరావతి వరకు వీల్‌చైర్ యాత్రకు అనుమతి నిరాకరణ

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



- కర్నూలు ఎస్పీ శ్రీకాంత్ పాటిల్ ఐపీఎస్

కర్నూలు, ఆగస్టు 18: (మహి న్యూస్): సుగాలి ప్రీతి భాయ్ కేసు నేపథ్యంలో ఆమె తల్లి పార్వతి కర్నూలులోని స్మశాన వాటిక నుంచి అమరావతి వరకు వీల్‌చైర్ యాత్ర నిర్వహించేందుకు పోలీసుల అనుమతి లేదని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీకాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వీల్‌చైర్ యాత్రకు పోలీసుల నుంచి అనుమతి ఇవ్వలేదని ఎస్పీ స్పష్టం చేశారు. అనుమతి లేని యాత్రకు ఎలాంటి మినహాయింపు ఉండదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి వీల్‌చైర్ యాత్ర చేపట్టడం లేదా ఇతరులను సమీకరించి ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ శ్రీకాంత్ పాటిల్ కోరారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు.

ఓర్వకల్లు విమానాశ్రయంలో యుఏవీ ఫ్లయింగ్ బేస్‌ను పరిశీలించిన

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు

డ్రోన్ సిటీ లో యుఏవీల తయారీ అవసరం: కేంద్ర మంత్రి



కర్నూలు, ఆగస్టు 18: (మహి న్యూస్): ఓర్వకల్లు విమానాశ్రయంలో జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యుఏవీ (మానవ రహిత వైమానిక వాహనం) ఫ్లయింగ్ బేస్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మంగళవారం పరిశీలించారు. ఓర్వకల్లు విమానాశ్రయ పరిధిలో ఏర్పాటు చేసిన యుఏవీ ఫ్లయింగ్ బేస్‌ను పరిశీలించిన మంత్రి.. దాని పనితీరు, వినియోగం, ప్రత్యేకతలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ సీఈఓ, కమడోర్ మధు గెంటెలా యుఏవీ ఫ్లయింగ్ బేస్ పనితీరు, వినియోగం, ప్రత్యేకతలను కేంద్ర మంత్రికి వివరించారు. ఓర్వకల్లు డ్రోన్ సిటీలో ఇలాంటి యుఏవీల తయారీకి మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. డ్రోన్ సిటీ ద్వారా డ్రోన్ పరిశ్రమ అభివృద్ధికి మరింత ఊతం లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, డ్రోన్ కార్పొరేషన్ ఎండీ గీతాంజలి శర్మ, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 18 : రైల్వే ప్రాజెక్ట్,భూసేకరణ, జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ - 2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి, రాయల్ ఎంఫీల్డ్ కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పోర్ట్ పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతి, నెల్లూరు చెన్నై నేషనల్ హైవే పి డి లు, వెంకటేశ్వర్లు, రమేష్,రవీంద్రరావు, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టి టి డి వెల్ఫేర్ అధికారి, ఎస్ఈ ఇరిగేషన్, ఆర్అండ్ బి ఎస్ఈ రాజా నాయక్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫీల్డ్ ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, విసిఐసి రోడ్డు, ఏపిఐఐసి ప్రాజెక్ట్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, పాకాల - తిరుపతి, తిరుపతి - కాట్పడి అర్కొణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇస్రేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. వడమాలపేట, ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు ఈ సమావేశంలో శ్రీకాళహస్తి,సూళ్లూరుపేట ఆర్డీఓలు, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్. ఈ చంద్రశేఖర్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు, సెక్షన్ అధికారులు భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిని 'సిటీ ఆఫ్ లేక్స్ అండ్ ట్యాంక్స్'గా అభివృద్ధి చేసేందుకు బృహత్తర ప్రణాళిక

మొత్తం ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.750-800 కోట్లు



తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 18 : తిరుపతి నగరాన్ని ఒక మహానగరంగా, సుందరమైన మరియు వాతావరణ మార్పుల ప్రభావాలను తట్టుకునే నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 'సిటీ ఆఫ్ ట్యాంక్స్' ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తిరుపతి పట్టణంలోని చెరువుల అనుసంధానం పై తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, తుడా విసి మరియు జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎం.జయకృష్ణ లతో కలసి జిల్లా కలెక్టర్ పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ కమిషనర్ శారదా దేవి, తుడా సెక్రెటరీ శ్రీకాంత్ బాబు, జర్మనీ ప్రతినిధులు రైనార్, నార్బర్ట్, కిరణ్, అర్చన గోస్వామి, ఇరిగేషన్ అధికారులు, తుడా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ మాట్లాడుతూ, కేఎఫ్‌డబ్ల్యూ జర్మనీ ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకు అని, భారతదేశంలో గత 55--60 సంవత్సరాలుగా వివిధ అభివృద్ధి, క్లైమేట్ రెసిలియంట్ ప్రాజెక్టులకు సహకరిస్తోందన్నారు. భారతదేశంలో కేఎఫ్‌డబ్ల్యూకు సుమారు రూ.16,000 కోట్లకు పైగా ప్రాజెక్టుల పోర్ట్‌ఫోలియో ఉందన్నారు. తిరుపతిలో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు కేఎఫ్‌డబ్ల్యూతో కలిసి పరిశీలిస్తున్న తొలి ప్రధాన ప్రాజెక్టు అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా తిరుపతిని మహానగరంగా అభివృద్ధి చేయడంతో పాటు, నగరానికి ఉన్న చెరువులు, జల వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే లక్ష్యంతో తుడా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్ తదితర శాఖల సమన్వయంతో గత 6--8 నెలలుగా సమగ్ర అధ్యయనం జరుగుతోందన్నారు. ఈ క్రమంలో ఢిల్లీతో పాటు దక్షిణ కొరియాలో కూడా నీటి వనరుల నిర్వహణ, చెరువుల అభివృద్ధి, పట్టణ ప్రణాళికలపై అధ్యయనం చేసినట్లు తెలిపారు. గ్రేటర్ తిరుపతి పరిధిలోని సుమారు 34 చెరువులను గొలుసుకట్టు విధానంలో అనుసంధానం చేసి క్యాస్కేడ్ ట్యాంక్స్‌గా అభివృద్ధి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెరువుల బండ్లను పటిష్టంగా అభివృద్ధి చేయడంతో పాటు, నీటి వనరులకు ఎటువంటి నష్టం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో రిక్రియేషనల్, కమర్షియల్ స్పేస్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించనున్నట్లు చెప్పారు. 2021లో తిరుపతి నగరాన్ని తీవ్ర వరదలు ముంచెత్తిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఫ్లడ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ప్రాజెక్టులో భాగంగా రూపొందిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని చెరువులను పరస్పరం అనుసంధానం చేసి, అదనపు నీటిని అవసరమైన సందర్భాల్లో స్వర్ణముఖి నదికి మళ్లించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. నగర పరిధిలోని స్టార్మ్ వాటర్ డ్రైన్లను సమర్థవంతంగా నిర్వహించి, మురుగునీరు చెరువుల్లోకి చేరకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మురుగునీటిని ప్రత్యేక వ్యవస్థ ద్వారా తరలించి, అవసరమైన ప్రాంతాల్లో ఎస్‌టీపీలు ఏర్పాటు చేసి చెరువుల్లోకి స్వచ్ఛమైన నీరు మాత్రమే చేరేలా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. కేఎఫ్‌డబ్ల్యూ నుంచి సుమారు రూ.750--800 కోట్ల వరకు రుణ సహాయం పొందే దిశగా ప్రాథమిక చర్యలు జరుగుతున్నాయన్నారు. ప్రాజెక్టును దశలవారీగా అమలు చేయనున్నామని, తొలి దశలో సుమారు రూ.550 కోట్లతో పశ్చిమ ప్రాంతంలోని చెరువుల అనుసంధానం, వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్, స్టార్మ్ వాటర్ మేనేజ్‌మెంట్, ఫ్లడ్ మిటిగేషన్ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. తొలి దశ పనులను సుమారు నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే డీపీఆర్ తయారీ ప్రక్రియ ప్రారంభమైందని, బాహ్య రుణ సహాయం కావడంతో కేంద్ర ప్రభుత్వ అనుమతులు పొందాల్సి ఉంటుందని వివరించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి అవసరమైన అనుమతులు పొందిన అనంతరం రుణ ప్రక్రియ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రాజెక్టు కోసం తీసుకునే రుణాన్ని తిరిగి చెల్లించేందుకు కూడా ముందస్తు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తుడా ఆధ్వర్యంలో ఇప్పటికే చేపడుతున్న ఆస్తుల మానిటైజేషన్‌తో పాటు, చెరువుల అభివృద్ధి అనంతరం ఏర్పడే కమర్షియల్, రిక్రియేషనల్ ఆదాయాలను వినియోగించి ప్రాజెక్టు నిర్వహణ, రుణ చెల్లింపులకు అవసరమైన ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. తిరుపతి వేగంగా అభివృద్ధి చెందుతున్న టైర్-2 నగరాల్లో ఒకటని, భవిష్యత్తులో జనాభా, నివాస ప్రాంతాలు, వాణిజ్య కార్యకలాపాలు మరింత పెరగనున్న నేపథ్యంలో తాగునీటి అవసరాలు, భూగర్భ జలాల స్థాయిని పెంచడం అత్యంత కీలకమన్నారు. తిరుపతికి వచ్చే పర్యాటకులు, భక్తులు ప్రస్తుతం సగటున సుమారు 18 గంటలు మాత్రమే నగరంలో గడుపుతున్నారని, ఈ వ్యవస్థ ద్వారా వారికి ఆహ్లాదకరమైన పర్యాటక, వినోద ప్రదేశాలను అందుబాటులోకి తీసుకువచ్చి వారి బసను 48 నుంచి 72 గంటలకు పెంచేలా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. చెరువుల చుట్టూ పర్యాటక, వినోద సదుపాయాలు అభివృద్ధి చేయడం ద్వారా నగర సౌందర్యం పెరగడంతో పాటు స్థానికంగా ఆదాయ, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని చెప్పారు. తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు తిరుపతిని 'సిటీ ఆఫ్ లేక్స్ అండ్ ట్యాంక్స్'గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గత 6--8 నెలలుగా సమగ్రంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. మొదట 12 చెరువులను, అనంతరం 20 చెరువులను అనుసంధానం చేయాలని భావించినప్పటికీ, భవిష్యత్తులో గ్రేటర్ తిరుపతి విస్తరణను దృష్టిలో పెట్టుకుని ఒకేసారి 34 చెరువులను అనుసంధానం చేసేలా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని డ్రైనేజ్ నీరు చెరువుల్లోకి చేరకుండా ప్రత్యేకంగా మురుగునీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేసి, ఎస్‌టీపీల ద్వారా నీటి నాణ్యతను మెరుగుపరచనున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు మొత్తం వ్యయం సుమారు రూ.750--800 కోట్ల వరకు ఉండవచ్చని తెలిపారు. పేరూరు చెరువు నుంచి అవిలాల చెరువుకు నీటి అనుసంధానానికి సంబంధించి సుమారు 5.6 కిలోమీటర్ల నుంచి 7 కిలోమీటర్ల వరకు కాలువ పనులకు టెండర్లు పిలిచినట్లు, అవిలాల చెరువు బండ్ అభివృద్ధికి సుమారు రూ.23 కోట్లతో పనులు చేపట్టే చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. అవిలాల, అనాసముద్రం తదితర చెరువులను భవిష్యత్ పర్యాటక, వినోద కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అనాసముద్రం పరిసర ప్రాంతాల్లో భవిష్యత్తులో పెద్ద ఎత్తున నివాస ప్రాంతాలు అభివృద్ధి చెందనున్నందున, అక్కడి చెరువును టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మాస్టర్ ప్లాన్, డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కపిలతీర్థం నుంచి వచ్చే నీటిని వృథా కాకుండా నిల్వ చేసి వినియోగించడంతో పాటు, మాల్వాడి గుండం నీటిని కూడా సమర్థవంతంగా వినియోగించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మల్లిమడుగు డ్యామ్ నుంచి తాగునీటిని మంగళం పంప్‌హౌస్‌కు తీసుకువచ్చే అంశాన్ని కూడా ప్రణాళికలో పొందుపరిచామన్నారు. తిరుపతిని కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఒక కేస్ స్టడీగా నిలిచే ఆదర్శ నగరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధి రైనర్ మాట్లాడుతూ, తిరుపతిలో క్లైమేట్ రెసిలియంట్ ప్రాజెక్టుకు సంభావ్య భాగస్వామ్యాన్ని పరిశీలించేందుకు జర్మన్ ప్రభుత్వం తరపున తమ బృందం పర్యటిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంతో కేఎఫ్‌డబ్ల్యూకు సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని, అర్బన్ డెవలప్‌మెంట్ రంగంలో భారతదేశవ్యాప్తంగా సుమారు రూ.16,000 కోట్ల ప్రాజెక్టుల పోర్ట్‌ఫోలియో ఉందన్నారు. తిరుపతిలో పరిశీలిస్తున్న ప్రాజెక్టు తమకు ముఖ్యమైనదని తెలిపారు. రెండు రోజుల క్షేత్రస్థాయి పరిశీలనలో ప్రాజెక్టు యొక్క విస్తృత ప్రయోజనాలను గమనించామని, ఇది క్లైమేట్ రెసిలియన్స్‌తో పాటు అర్బన్ డెవలప్‌మెంట్ లక్ష్యాలకు అనుగుణంగా ఉందన్నారు. ప్రాజెక్టు తదుపరి దశలో అవసరమైన హైడ్రాలజికల్ స్టడీస్, సాంకేతిక అధ్యయనాలు, డీపీఆర్ అభివృద్ధికు కేఎఫ్‌డబ్ల్యూ సహకరిస్తుందని తెలిపారు. అనంతరం కొన్ని నెలల్లో అప్రైజల్ మిషన్ తిరిగి వచ్చి ప్రాజెక్టు పరిమాణం, రుణ అవసరాలపై తదుపరి నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, తుడా ఛైర్మన్ లు కేఎఫ్‌డబ్ల్యూ బృందం, ఐసీఎల్ఈఐ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com